కథ

# పునరావృతం

బి.వి.ఎస్. బాబు

**ఓ మారు తన మసక కళ్ళద్దాల్లోంచి ఆ కాంపౌండ్ వాల్ ముందువైపు తగిలించి ఉన్న 'నేమ్ ప్లే ట్' సరిగ్గా చూసుకుని నెమ్మదిగా గేటు తీసుకుని లోపలకు అడుగు పెట్టారు చక్రధరం గారు.**

***ఆ గేటుకు దాదాపు ఓ యాభై గజాల దూరంలో ఉన్న బంగళా అత్యాధునికంగా ఎంతో అందంగా ఉంది.***

గేటు దగ్గర నుండి బంగళా వరకు తెలుపు నలుపు రాళ్ళతో ఏర్పరచిన బాట. ఆ బాటకు ఇరువైపులా రకరకాల పూల మొక్కలు గాలికి ఊగుతూ లోపలికి వచ్చే వారికి స్వాగతం చెప్పేవిగా ఉన్నాయి.

చక్రధరంగారు మెల్లగా నడుచుకుంటూ బంగళా సమీపించారు. ఆయనకు బయట ఎవరూ కనిపించలేదు. కాసేపు చూసి తలుపు పక్కగా ఉన్న కాలింగ్ బెల్ నొక్కారు.

ఓ రెండు క్షణాల తర్వాత ఒకావిడ డోర్ కర్టెన్ తొలగించి బయటకు తొంగి చూసింది.

"సుధాకర్ గారున్నారామ్మా!" అడిగారు చక్రధరంగారు.

"ఆఁ ఉన్నారు. అలా కూర్చోండి" అంటూ ఆ వరండాలో ఉన్న ఓ సోఫాను చూపించి గిరుక్కున వెనుదిరిగి లోపలికి వెళ్ళిపోయింది ఆమె.

ఓ అయిదారు నిమిషాల తర్వాత కర్టెన్ తొలగించుకుంటూ సుధాకర్ బయటికి వచ్చాడు. అతనికి సోఫాలో కూర్చున్న చక్రధరంగారు కనిపించారు.

తన వెనుక ఎవరో ఉన్నట్టుగా గ్రహించి సోఫాలో నుండి తలవెనక్కి తిప్పి చూశారు చక్రధరంగారు. ఆయనకు సుధాకర్ కనిపించాడు. అతనే సుధాకర్‌గా నిర్ధారించుకున్నారు.

"నమస్కారం బాబూ!" అంటూ తన రెండు చేతులు జోడిస్తూ సోఫాలో నుండి లేచి నిలబడ్డారు చక్రధరంగారు.

సుధాకర్ కూడా ప్రతి నమస్కారం చేసి తను ఓ సోఫాలో కూర్చుంటూ చక్రధరంగారినికూడా కూర్చోమన్నట్లుగా సోఫావంక చేయిచూపించాడు. కానీ... చక్రధరంగారు అలానే నిల్చుండి పోయారు.


"ఫర్వాలేదు... కూర్చోండి" కాస్త గట్టిగా అన్నాడు సుధాకర్.

చక్రధరంగారు తటపటాయిస్తూ మెల్లగా ఆ సోఫాలో కూర్చున్నారు.

ఇందాక వచ్చినామె ఓ ట్రేలో రెండు కప్పుల కాఫీతో వచ్చి వారి మధ్య నున్న టీపాయ్ మీద పెట్టి లోపలకి వెళ్ళిపోయింది.

"తీసుకోండి...' అంటూ ఓ కప్పు చక్రధరం గారికి అందించాడు సుధాకర్. ముందు మొహమాట పడ్డా ఆ తర్వాత తీసుకున్నారు చక్రధరంగారు. సుధాకర్ మరో కప్పు అందుకున్నాడు. సుధాకర్ కాఫీ సిప్ చేస్తూ చక్రధరంగారిని నిశితంగా పరిశీలించ సాగాడు.

తను ఎప్పుడూ ఆయన్ని చూసినట్టుగా గుర్తులేదు. వయసు అరవై పైమాటే. ఖద్దరు పంచె, ఖద్దరు లాల్చీ, భుజంపైన ఎర్రటిబోర్డర్ ఉన్న కండువా ధరించి ఉన్నాడు. ఆ వేసుకున్న బట్టలు అక్కడక్కడ చిరుగులు పడి ఉన్నాయి. అ చినుగులను



కప్పుతూ అతుకులు కనిపిస్తున్నాయి.

ఇద్దరూ కాఫీతాగటం పూర్తయ్యింది.

"ఊ ఇప్పుడు చెప్పండి మీరెవరు...? ఏం పనిమీద వచ్చారు?" సోఫాలో వెనక్కి వాలుతూ అడిగాడు సుధాకర్.

చక్రధరంగారు ఓ క్షణం మౌనంగా ఉండిపోయి ఆ తర్వాత మెల్లగా తలెత్తి సుధాకర్ వంక చూస్తూ అన్నారు.

"బాబూ! మీ ఆఫీసులో ఈ రోజు ఉదయం ఇంటర్వ్యూలు జరిగాయటగదా!"

"ఊ!"

' ఆ ఇంటర్వ్యూలు చేసింది మీరేనట గదా బాబూ!"

"ఊ! అవును."

"ఆ..ఆ... ఇంటర్వ్యూకు వచ్చిన అభ్యర్థుల్లో మా అబ్బాయి కూడా ఉన్నాడు బాబూ!"

సుధాకర్‌కు ఆయన ఎందుకు వచ్చారో అర్థమైపోయింది. అయినా ఏమీ మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయాడు.

"చూడుబాబూ! మేము గతంలో బాగా బతికిన వాళ్ళమే. కానీ... ఈ రోజు ఆర్థికంగా బాగా చితికిపోయాం. నేను కూడా ఉద్యోగం చేసినవాణ్ణే. నలుగురు కూతుళ్ళలో ఇద్దరికి పెళ్ళిళ్ళు చేశాను. ఇంకా ఇద్దరుమిగిలి ఉన్నారు. ఒక్కగానొక్క కొడుకు ఆఖరివాడు. వాడు వెళ్ళని ఇంటర్వ్యూ లేదు. తొక్కని ఆఫీసు లేదు. ఏ ఆఫీసులోనూ వాడికి ఏ చిన్న ఉద్యోగము దొరకలేదు. దినదిన గండంగా గడుపుతున్నాం. వాడికి... వాడికి... ఉద్యోగం రాకపోతే మేమంతా... మేమంతా..." ఆ తర్వాత కళ్ళవెంబడి రెండు కన్నీటి బొట్లు జలజలారాలి క్రింద పడ్డాయి.

సుధాకర్‌కు జాలివేసింది.

"మీ అబ్బాయి పేరు?" అడిగాడు సుధాకర్.

"వెంకట్" చెప్పారు చక్రధరంగారు. ఆయన కళ్ళల్లో ఆశ ఉప్పెనలా ఎగిసింది.

ఎస్. వెంకట్! అన్ని అర్హతలూ ఉన్న మంచి అభ్యర్థి. తను ఆ పోస్టుకు వెంకట్‌నే ఖాయం చేద్దామనుకున్నాడు కూడా. అనుకోవడమేమిటి దాదాపు ఖాయంచేసినట్లే. పాపం! ఈరోజునుండి వీరి కష్టాలు కడతేరిపోతాయి... మనసులో అను కున్నాడు సుధాకర్. అయినా ఈ విషయం బయటికి చెప్పదల్చుకోలేదు. అలా చెప్పకూడదు కూడాను.

"ఏం బాబూ!" చక్రధరంగారు పిలిచిన ఆ పిలుపులో అర్థింపు దాగి ఉంది.

"క్షమించండి. ఈ ఉద్యోగానికి తగిన అర్హతలున్న అభ్యర్థికి మేం పోస్టుద్వారా తెలియజేస్తూ అపాయింట్‌మెంట్ ఆర్డర్ కూడా పంపిస్తాం. ఇంతకు మించి నేనేమీ చెప్పలేను." ముక్తసరిగా అన్నాడు సుధాకర్.

చక్రధరంగారిలో ఒక్కసారిగా నిరాశా నిస్పృహలు చోటుచేసు కున్నాయి.

"బాబూ! నువ్వు పని చేస్తున్న ఆ ఆఫీసర్ సీట్లోనే ఉండి నేను ఒకప్పుడు నేను పననిచేసి రిటైర్ అయ్యాను. కానీ... కానీ...ఆ ఆఫీసులోనే నా కొడిక్కి ఉద్యోగం సంపాదించి పెట్టలేకపోతున్నాను." చక్రధరంగారి కంఠం గద్గదమైంది.

ఆ మాటలకు సుధాకర్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. చక్రధరంగారి వంక మరో మారు పరిశీలనగా చూశాడు. తన సందేహ నివృత్తి కోసం అడిగాడు.

"మీపేరు...?"

"చక్రధరం!"

ఆ పేరు వింటూనే సుధాకర్ ఆలోచనలు కళ్ళెంతెగిన గుర్రాల్లా గతంలోకి పరుగులు తీశాయి.


★ ★ ★

సుధాకర్ తల్లిదండ్రులది మధ్య తరగతి కుటుంబం. ఆరుగురు అక్కాచెల్లెళ్ళ మధ్య అతను ఒక్కడు

సుధాకర్ ఇంటర్ పూర్తిచేసి డిగ్రీలో అడుగుపెట్టినప్పుడు పెద్దమ్మాయి పెళ్ళి, రెండో సంవత్సరంలో రెండో అమ్మాయిది. మూడో సంవత్సరంలో మూడో అమ్మాయి పెళ్ళి జరిపించారు.

ఆ ముగ్గురి పెళ్ళిళ్ళతో ఉన్నకాస్త ఆస్తి హారతి కర్పూరంలా హరించుకు పోయింది. ఇల్లు ఒక్కటి మిగిలింది. ఇంకా ముగ్గురు ఆడపిల్లలు మిగిలారు. సుధాకర్‌కు డిగ్రీచేతికి వచ్చేసరికి పిడుగు

జోక్స్




## గుండు

"క్రాపు చేయించుకు రమ్మని పంపితే గుండు చేయించు కొచ్చావేరా?" అడిగింది తల్లి.

"కొత్తగా వచ్చిన మా తెలుగు మాస్టారు ప్రతిదానికీ జుట్టు పట్టుకుంటున్నాడే ఆయన గారికి చిక్కకూడదని ఇలా గుండు కొట్టించుకొచ్చానే" అన్నాడు కొడుకు.

వాసాల నరసయ్య, ఆర్మూర్



పాటులా తండ్రి రిటైర్‌మెంట్.

తన ఇంట్లో ఆర్థిక పరిస్థితి చూసి ఉద్యోగం వేట ప్రారంభించాడు సుధాకర్. ఈ ఆంధ్రావనిలో ఉద్యోగం అంతతేలిగ్గా దొరకదని అతనికి తెలుసు. అయినా తన ప్రయత్నం తను చెయ్యాలి. తప్పదు.

తను డిగ్రీ చేతబుచ్చుకుని ప్రతి ఆఫీసు చుట్టూరా తిరిగాడు. ప్రశ్నలే తప్ప సమాధానాలుండని ఇంటర్వ్యూలకు, ఉద్యోగాలున్నట్లుగా ప్రకటనలిచ్చి టైమ్ పాస్‌కోసం నిరుద్యోగులతో ఆడుకునేందుకు చేసే ఇంటర్వ్యూలకూ, ఉద్యోగాలు బంధువులకిచ్చి ఉత్తుత్తిగా జరిపే ఇంటర్వ్యూలకూ వెళ్ళాడు. కానీ లాభం శూన్యం. ఇహ ఇంటర్వ్యూలంటేనే విసుగు పుట్టింది. ఏ ఇంటర్వ్యూకు వెళ్ళకూడదని నిశ్చయించుకున్నాడు సుధాకర్.

కానీ...

ఆ రోజు తండ్రి బలవంతం చేయగా తనకు ఇష్టం లేకపోయినా ఓ ఇంటర్వ్యూకు వెళ్ళాడు. తన అలవాటు ప్రకారం ఆ ఆఫీసర్ ముందు తన సర్టిఫికెట్లను పరిచాడు.

ఆ ఆఫీసర్ సర్టిఫికెట్లతోపాటు సుధాకర్‌ను కూడా పరిశీలించాడు. ఆ తర్వాత ఆ సర్టిఫికెట్లను పక్కకు పెట్టి అన్నాడు. "మా ఆఫీసులో ఖాళీగా ఉన్నది ఒకే ఒక్క పోస్టు. ఆ పోస్టుకు ఇప్పటి వరకు చాలామంది వచ్చారు. కానీ... నిన్ను చూస్తుంటే మీ పరిస్థితి అర్థం చేసుకోగలను. కనుక నీకు ఒక అవకాశం ఇవ్వదల్చుకున్నాను."

ఒక్క క్షణం ఆగాడు ఆఫీసర్. ఆ ఆఫీసర్ వంక ఆశగా చూడసాగాడు సుధాకర్.

"నువ్వు ఎంత ఇచ్చుకోగలవు?" గుచ్చి గుచ్చి చూస్తూ అడిగాడు ఆఫీసర్.

తన పక్కన బాంబు పడ్డట్టుగా ఉలిక్కిపడ్డాడు సుధాకర్.

"నేను ఏమీ ఇచ్చుకోలేని స్థితిలో ఉన్నాన్సార్!" ఎలాగోలా తేరుకుని చెప్పాడు సుధాకర్.

"నీ ఇష్టం. నువ్వు కాదంటే ఈ క్షణాన ఈ పోస్టును తన్నుకెళ్ళడానికి ఎంతోమంది గద్దల్లా కూర్చున్నారు. ఓ పాతికవేలు నీవి కాదనుకుంటే ఈ ఉద్యోగం నీదే అవుతుంది. ఆలోచించుకో. ఓ వారం రోజులు గడువిస్తున్నాను. ఆ తర్వాత బాధపడీ ప్రయోజనం లేదు."

సుధాకర్ ఏమీ మాట్లాడకుండా ఇంటికి వచ్చి జరిగినదంతా తన తండ్రికి చెప్పాడు. ఆయన ఓ భారమైన నిట్టూర్పు విడిచి ఆలోచిస్తుండిపోయారు. అలా ఓ పదినిమిషాలు గడిచిన తర్వాత ఓ నిర్ణయానికి వచ్చిన వారిలా అన్నారు.

"ఆ పాతికవేలు ఎలాగోలా తంటాలుపడి తెచ్చిస్తాను. పట్టుకెళ్ళు..."

"ఒకటా... రెండా... పాతిక వేలు. ఎక్కణ్ణుంచి తెస్తారు?" ఆశ్చర్యంగా అడిగాడు సుధాకర్.

సుధాకర్‌కు ఏ సమాధానము చెప్పకుండా ఆయన మౌనంగా బయటికి వెళ్ళిపోయారు. అలా వెళుతున్న తండ్రి వంక వింతగా చూస్తూండిపోయాడు సుధాకర్.

ఓ రెండు రోజులు గడిచాయి.

సుధాకర్ తండ్రి పాతికవేలు తెచ్చి అతని చేతిలో పెట్టాడు. ఆ డబ్బు ఉన్న ఇల్లు తాకట్టుపెట్టి తెచ్చారని గ్రహించడానికి ఎంతో సేపు పట్టలేదు.

ఆ పాతికవేలు పట్టుకెళ్ళి ఆ ఆఫీసర్‌చేతిలో పెట్టి ఉద్యోగం కొనుక్కుని అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ కూడా తీసుకుని బయటికి వస్తూ అప్రయత్నంగా ఆ ఆఫీసర్ నేమ్ ప్లేట్ వంక చూశాడు సుధాకర్.

ఆ ప్లేట్ మీద" చక్రధరం" అని ఉంది.

★ ★ ★

"ఏం బాబూ! నువ్వు చేయగలిగింది ఏమీలేదా...?"

ఆ మాటలు అంటున్నప్పుడు చక్రధరం గారి కంఠం వణికింది.

సుధాకర్ ఆలోచనలో పడిపోయాడు.

అలా ఓ పదినిమిషాలు గడిచిపోయాయి.

ఓ నిర్ణయానికి వచ్చినవాడిలా సోఫాలో నుండి ముందుకు వంగాడు సుధాకర్. ఆ క్షణంలో చక్రధరంగారి కళ్ళల్లో అణగారి పోతున్న ఆనందం తిరిగి ప్రాణం పోసుకున్నట్లయింది.

"మనలో మనమాట. మీకు తెలియందేముంది. ఈ పోస్టుకు ఎంత డబ్బయినా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఎంతో మంది నా దగ్గరకు వచ్చారు. కానీ... మిమ్మల్ని చూస్తుంటే జాలివేస్తోంది. మీకని చెబుతున్నా... ఒక్క పాతికవేలు మీరిస్తానంటే నాకభ్యంతరంలేదు. అవకాశం మీకే ఇస్తున్నాను. మీఇష్టం." ఆ మాటలు అంటున్నప్పుడు సుధాకర్‌కు తనగొంతు తనకే విచిత్రంగా అనిపించింది. ఏనాడూ ఎవరినీ చేయిచాచి పైసా అడగని తను ఆ విధంగా అన్నాడంటే ఒకప్రక్క ఆశ్చర్యం కూడా కలుగుతోంది.

## ఇక భూకంపాల భయంలేదు!

జపాన్‌లో ప్రకృతి ఉపద్రవమైన భూకంపాల బారినుండి కాపాడేందుకు సెన్సర్లను ఉపయోగిస్తున్నారు. ఇవి కంప్యూటర్‌కి అనుసంధానమై ఉంటాయి. భూమి ప్రకంపనాలను పసిగట్టిన సెన్సర్లు ఎక్యూయేటర్ల ద్వారా స్టీల్ వెయిట్స్‌కి సంకేతాలు పంపి, భవనం కూలకుండా బాధ్యత వహిస్తాయి! భళీ భళీ! జపాన్ పరిజ్ఞానం!!

ఒక్కసారిగా చక్రధరంగారిలో నీరుచోటు చేసుకుంది. ఆయన పరిస్థితి గాలి తీసిన బెలూన్‌లా అయింది. తను గతంలో చేసిన తప్పిదాలు తాలూకు నీలి నీడలు ఆయన వదనంలో చోటుచేసుకున్నాయి. అశృతప్తనయనాలతో దిక్కులు చూస్తుండిపోయారు.

"మీ ఇష్టం ఆలోచించుకోండి. ఓ పది రోజులు గడువిస్తున్నాను." అన్నాడు సుధాకర్.

చక్రధరంగారు మెల్లగా సోఫాలో నుండి లేచి భారంగా అడుగులు వేసుకుంటూ బయటికి కదిలారు.

★ ★ ★

ఓ వారం రోజుల తర్వాత...

"బాబూ: ఇవిగో... నువ్వడిగినట్లుగానే పాతికవేలు తెచ్చాను." అంటూ బ్యాగ్‌లో నుండి డబ్బు బయటికి తీశారు చక్రధరంగారు.

"మీ ఆర్థికపరిస్థితి బాగాలేదన్నారు గదా! మరి... పాతికవేలు ఎలా తేగలిగారు?" ఉత్సుకతతో అడగాలనిపించింది. కానీ ఆయన కళ్ళవెంబడి ఆనందాశృవులో, దుఃఖాశృవులో తెలీని రెండు బిందువులు కళ్ళనుండి జారిపడటం గమనించి ఆ ప్రయత్నం మానుకున్నాడు సుధాకర్.

"ఓకె. ఈ క్షణం నుంచీ ఈ ఉద్యోగం మీ అబ్బాయిది. ఈరోజే అపాయింట్‌మెంట్ ఆర్డర్ పంపిస్తాం. మీరు నిశ్చింతగా వెళ్ళండి." ఆ డబ్బు అందుకుంటూ అన్నాడు సుధాకర్.

"చాలా సంతోషం బాబూ!" అంటూ వెనుదిరిగాడు చక్రధరంగారు.

సుధాకర్ వెళుతున్న ఆయన వంక చూస్తూ చిన్నగా నవ్వుకున్నాడు.

సుధాకర్‌కు తన చేతిలో ఉన్న డబ్బులో తన తండ్రి కష్టపడి సంపాదించి కట్టిన ఇల్లును తాకట్టుపెట్టి తెచ్చిన పాతికవేలే కనిపించి "చక్రధరంగారూ, ఆగండి!" పిలిచాడు.

★★★